గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

మంత్రి పొన్నం ప్రభాకర్.. ఎల్కతుర్తి జీపీ నూతన భవనం ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్

ఎల్కతుర్తి, జనవరి 20 : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రూ.25 లక్షలతో నిర్మించిన ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని శనివారం జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్కతుర్తి రూపురేఖలు పూర్తిగా మార్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎల్కతుర్తిలో ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటి వరకు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీలు కడారి రాజు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఉప సర్పంచ్ వల్లాల శ్వేత పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

హనుమకొండ : ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొల్లారపు సంపత్ విజ్ఞప్తి చేశారు. శనివారం హనుమకొండకు వచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్‌ను ఎక్సైజ్ కాలనీలో కలిసి వినతిపత్రం అందజేశారు. పల్నాటి రమేశ్, ఇమిడి సుధాకర్, దేవేందర్, ప్రభాకర్ ఉన్నారు.

పరిమళ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అరూరి రమేశ్

మాజీ కార్పొరేటర్ భిక్షపతికి అరూరి పరామర్శ

కాశీబుగ్గ, జనవరి 20 : వరంగల్ 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి సతీమణి పరిమళ ప్రథమ వర్ధంతి శనివారం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాకుమార్ యాదవ్, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, కార్పొరేటర్ జన్ను షీభారాణి-అనిల్, వర్ధన్నపేట నియోజకవర్గ డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల రాజు, పండుగ రవీందర్‌రెడ్డి, జన్ను రాజయ్య, జన్ను స్వామిదాస్, కందగట్ల మోహన్, జన్ను సారంగపాణి, చక్కర స్వామి, కేతిరి రాజశేఖర్ ఉన్నారు. అలాగే, పైడిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బోనాల సల్దాన్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా, ఆయన ఇంటికి వెళ్లి అరూరి పరామర్శించారు. కార్యకర్తలు అధైర్య పడొద్దని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని ధైర్యం చెప్పారు.

ముస్త్యాలపల్లి దర్గాలో ఎమ్మెల్యే రేవూరి ప్రార్థనలు

ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నడికూడ, జనవరి 20 : మండలంలోని ముస్త్యాలపల్లి దర్గాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి దర్గాకు వచ్చిన ఆయనకు దర్గా పీఠాధిపతులు, కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికి సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803

అంజనా హోమియో క్లినిక్

★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్రత్యామ్నాయ రోడ్లను నిర్మించాలి

- ప్రజల ఇబ్బందులను తొలగించాలి
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ
- కరుణాపురం వద్ద జాతీయ రహదారి పరిశీలన

కరుణాపురం వద్ద జాతీయ రహదారి మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ

ధర్మసాగర్, జనవరి 20 : మండలంలోని కరుణాపురం వద్ద జాతీయ రహదారిని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ శనివారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కరుణాపురం, నష్కల్, వంగలపల్లి గ్రామస్తులు తమ గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు క్రాస్ చేస్తున్న సందర్భంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా మరో రోడ్డు నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు మంత్రులు సూచించారు. నిర్మాణంలో ఉన్న వంతెనకు సమాంతరంగా నష్కల్ గ్రామం వరకు మరొక వంతెన నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పాత రోడ్డు నుంచి ఎన్‌హెచ్‌కు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని నివారణకు ప్రత్యామ్నాయ వంతెన నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, తహసీల్దార్ సదానందం పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఒకరికి గాయాలు

శాయంపేట, జనవరి 20 : కుక్కల దాడిలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని ఆరేపల్లిలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన దామరకొండ చంద్రయ్య సైకిల్‌పై శాయంపేటకు వస్తున్న క్రమంలో వీధి కుక్కలు వెంబడించి దాడి చేశాయి. దీంతో చంద్రయ్య కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వ దవాఖానికి వెళ్లి చికిత్స తీసుకున్నట్లు చెప్పారు.

కొత్తకొండ ముఖ్య అర్చకుడి మృతి

సదానందం(ఫైల్)

భీమదేవరపల్లి, జనవరి 20 : కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ముఖ్య అర్చకుడు నందనం సదానందం(56) అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయనకు భార్య రాధిక, ఇద్దరు కుమారులు సందీప్, శ్రావణ్ ఉన్నారు. ఈవో కిషన్ రావు ఆలయం తరపున రూ.20వేలు అందజేశారు. సర్పంచ్ దూడల ప్రమీల, ఎంపీటీసీ యాట పోలు రాజమణి, ఉప సర్పంచ్ సిద్దమల్ల కృష్ణ, మాజీ చైర్మన్లు మాడిశెట్టి కుమారస్వామి, చంద్రశేఖర్ గుప్తా, పిడిశెట్టి కనుకయ్య, ఆలయ ఉపప్రధాన అర్చకులు రాజయ్య, మొగిళి పాలెం రాంబాబు, వీరభద్రయ్య సంతాపం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

శాయంపేట, జనవరి 20 : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలకు రూ.60వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. గ్రామంలోని జీవనజ్యోతి పరస్పర సహకార సంఘం సభ్యుడైన పవన్‌కు రూ.43వేలు, వంశీ కుటుంబ సభ్యులకు రూ.17వేల చొప్పున అందించారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, జనవరి 20: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ కాజీపేట-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ సిబ్బంది కథనం ప్రకారం.. జనగామ జిల్లా జఫర్‌గఢ్‌కు చెందిన శ్రీరాముల నరేశ్(45) ఉర్సు బీఆర్ నగర్‌లో నివాసముంటూ సెలూన్ నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో జీవితంపై విరక్తి చెంది కాజీపేట-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య మెడికేర్ దవాఖాన సమీపంలో శనివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే అధికారులు మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తికి గాయాలు

కమలాపూర్, జనవరి 20 : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన ర్యాకం సారంగపాణి రైలు దిగుతుండగా జారి పడడంతో తీవ్రగాయాలైనట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. సారంగపాణి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుంచి ఉప్పల్‌కు వస్తున్నాడు. ఉప్పల్‌లో రైలు దిగుతుండగా కాలు జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. సారంగపాణిని చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు.

రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోవాలి

ధర్మసాగర్, జనవరి 20 : రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి అన్నారు. శనివారం ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ధర్మసాగర్, వేలేరు మండల పరిధిలోని రౌడీషీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ శ్రీధర్‌రావు, ఎస్సై హరిత ఉన్నారు. కాగా, జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై ఏఎస్సై రమాదేవి అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ సలీం, కానిస్టేబుళ్లు యాదగిరి, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ జెండా గద్దె ధ్వంసం

కాంగ్రెస్ పనేనని బీజేపీ నాయకుల ఆరోపణ

ధ్వంసమైన జెండా గద్దె

దామెర, జనవరి 20 : మండలంలోని పసరగొండలో బీజేపీ జెండా గద్దెను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ నాయకులు బస్టాండ్ సమీపంలో జెండా గద్దెను నిర్మించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాళీప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాగా, ఇప్పుడు ఆ గద్దెను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం మండలంలో చర్చనీయాంశమైంది. విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ మంద రమేశ్ శనివారం పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ వారే బీజేపీ గద్దెను ధ్వంసం చేశారని ఆరోపించారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

గిర్మాజీపేట, జనవరి 20 : విద్యార్థులందరూ కనీసం గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించి, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డైట్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ కేశవరావు అన్నారు. కృష్ణాకాలనీ హైస్కూల్‌లో హెచ్ఎం గంప అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం టీచర్స్-పేరెంట్స్, బాల్యవివాహాలు-నివారణపై సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని సూచించారు. ఎస్ఎంసీ చైర్మన్ బండ్ల సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దామెరలో ఉచిత వైద్య శిబిరం

దామెర, జనవరి 20 : దామెర జీపీ కార్యాలయం వద్ద శనివారం రెడ్‌క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్లు మదన్‌మోహన్‌రావు, మహ్మద్ తహమసద్, రెడ్‌క్రాస్ సిబ్బంది గుల్లేపల్లి శివకుమార్, గంగాధర్, అనిల్, కేశోజు రమేశ్ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం లాభదాయకం

బాలవికాస వ్యవస్థాపకురాలు బాలథెరిస్సా

ఫాతిమానగర్‌లో సేంద్రియ రైతు మహాసభ

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బాలథెరిస్సా

న్యూశాయంపేట, జనవరి 20 : సేంద్రియ వ్యవసాయం లాభదాయకమని బాలవికాస వ్యవస్థాపకురాలు బాలథెరిస్సా అన్నారు. ఫాతిమానగర్‌లోని బాలవికాస ట్రైనింగ్ సెంటర్‌లో డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి ఆధ్వర్యంలో సేంద్రియ రైతు మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలవికాస సంస్థ సౌజన్యంతో 15 సంవత్సరాల క్రితం ముగ్గురు రైతులతో ఈ సేంద్రియ వ్యవసాయం ప్రారంభించామని, ఇప్పుడు 1500 మంది రైతులు 1500 ఎకరాల్లో సాగు చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. సదస్సులో రాజమౌళి, సోపార్, శోభ, మర్రెడ్డి, తిరుపతి, లత, ప్రతాప్‌రెడ్డి, ఫ్రాన్సిస్‌రెడ్డి, శివరాం పాల్గొన్నారు.

గ్రామ సభల్లో ప్రజలను భాగస్వాములను చేయాలి

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట, జనవరి 20: గ్రామాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు అన్నారు. లక్నేపల్లి జీపీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాలన్నారు. సభలో ఎంపీవో అంబటి సునీల్‌కుమార్‌రాజ్, సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, కార్యదర్శి అనితారెడ్డి పాల్గొన్నారు. చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భారతి మాట్లాడుతూ ప్రజలందరూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సభలో ఎంపీవో శ్రీధర్‌రాజు, సూపరింటెండెంట్ దయాకర్, ఏపీవో అరుణ పాల్గొన్నారు.

శాయంపేట మండలంలో..

శాయంపేట : మండలంలోని పత్తిపాక, శాయంపేట, కొప్పుల, ప్రగతిసింగారం గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ నెల 31వ తేదీలోపు ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో సభలు నిర్వహించారు. శాయంపేటలో రోడ్డుకిరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాని, నిర్మించాలని పలువురు కోరారు. ఆయా సమావేశాల్లో ఎంపీవో రంజిత్, సర్పంచ్‌లు రవి, గోలి మాధురి, సుమలత, రాజిరెడ్డి పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రమేశ్

మహర్షి గోశాలలో ఔషధ మొక్కల పంపిణీ

హసన్‌పర్తి, జనవరి 20: మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఆర్ఎం ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ పరంపర వైద్య సహకార సంఘం రాష్ట్ర కన్వీనర్ సర్జన రమేశ్ ఆధ్వర్యంలో శనివారం చింతగట్టులోని మహర్షి గోశాలలో ఔషధ మొక్కల పంపిణీ, ఒకరోజు శిక్షణ-వందేళ్ల రక్షణ అనే కార్యక్రమం నిర్వహించారు. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ సెంటర్, రీజినల్ అగ్రికల్చర్ స్టేషన్ సెంట్రల్ తెలంగాణ జోన్ డాక్టర్ ఉమారెడ్డి, ఉద్యాన శాఖ, పట్టుపరిశ్రమల శాఖాధికారి సుజాత హాజరయ్యారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 250 మంది పారంపర్య వైద్యులు 108 రకాల మొక్కలపై ఉదయం నుంచి సాయంత్రం వరకూ శిక్షణ ఇచ్చారు. వైద్యులు జమాల్‌ఖాన్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అయోధ్యకు స్పెషల్ రైళ్లు

పెద్దపల్లి, జనవరి 20(నమస్తే తెలంగాణ): అయోధ్య శ్రీరాముల వారి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 22న జరుగనుండగా, రైల్వే శాఖ మన రాష్ట్రం నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నది. ఈ నెల 29 నుంచి వచ్చే మార్చి 3 వరకు అయోధ్య ధామ్ రైల్వే జంక్షన్‌కు సికింద్రాబాద్, కాజీపేట, జాల్నా నుంచి ఆస్థా స్పెషల్ సర్వీసులు నడపాలని నిర్ణయించింది. కాజీపేట నుంచి అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌కు రైలు నంబర్ (07223) ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 28న వరకు వారంలో మూడు రోజులు (మొత్తం 15 ట్రిప్‌లు) నడుస్తాయి. జనవరి 30, ఫిబ్రవరి 1, 3, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో కాజీపేట జంక్షన్ నుంచి సాయంత్రం 6:20 గంటలకు బయలుదేరుతుంది. పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:38కు, రామగుండానికి 8 గంటలకు చేరుకుంటుంది. రెండ్రోజుల ప్రయాణం తర్వాత ఉదయం 3:35 గంటలకు అయోధ్య జంక్షన్ చేరుకుంటుంది. ఇక అయోధ్య జంక్షన్ నుంచి కాజీపేట జంక్షన్‌కు రైలు నంబర్ (07224) ఫిబ్రవరి 2, 4, 6, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29 తేదీల్లో, మార్చి 2న నడుస్తుంది. ఇది అయోధ్య నుంచి మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 9 గంటలకు కాజీపేట జంక్షన్‌కు చేరుకుంటుంది.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి, జనవరి 20 : వడ్లకొండ శ్రీరంగనాయకులస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న సీతా రామాంజనేయస్వామి ఆలయానికి అలుగునూరి సరోజన-ఎల్లయ్య కుమారుడు రాజు-అనిత దంపతులు రూ.50,116 విరాళం అందించారు. సర్పంచ్ అమడగాని రాజు పాల్గొన్నారు.

రేపు 'విద్యుత్' వేదిక

సంగెం, జనవరి 20 : సంగెం సబ్‌స్టేషన్ ఆవరణలో ఈ నెల 22న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏడీఈ నర్సింహారావు తెలిపారు. సంగెం, గీసుగొండ మండలాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై సదస్సులు

పర్వతగిరి, జనవరి 20: వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పర్వతగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో నాబార్డు ఆదేశానుసారం ఆర్థిక అక్షరాస్యతపై శనివారం అవగాహన సదస్సులను చౌటపెల్లి, పర్వతగిరి సొసైటీల పరిధిలోని ఏనుగల్లు, శ్రీనగర్, అన్నారం షరీఫ్, రావూర్, కల్లెడలో నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ వినిత, పీఏఈఎస్ చైర్మన్లు మనోజ్‌కుమార్, గొర్రె దేవేందర్, సూపర్‌వైజర్ కే సుధాకరాచారి, సీఈవో సీహెచ్ సురేశ్ పాల్గొన్నారు.

శ్మశానమే ఆవాసమాయె..

- అనారోగ్యంతో దవాఖానలో నిరుపేద మృతి
- సొంతిల్లు లేక శ్మశానంలో టెంట్ కింద మృతదేహం
- కమలాపూర్‌లో చందాలు వేసుకొని అంత్యక్రియలు

శ్మశానవాటిక ఆవరణలో టెంట్ కింద వేసిన రాజేందర్ మృతదేహం

రాజేందర్(ఫైల్)

కమలాపూర్, జనవరి 20: అనారోగ్యంతో మృతిచెందిన ఓ నిరుపేదకు సొంతిల్లు లేకపోవడంతో శ్మశానమే ఆవాసమైంది. కిరాయి ఇంట్లో నివసిస్తుండగా యజమాని అంగీకరించకపోవడంతో స్థానికులు శ్మశానవాటిక ఆవరణలో టెంట్ కింద మృతదేహాన్ని వేశారు. ఈ ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో శనివారం పలువురిని కంటతడి పెట్టించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లికి చెందిన గాజుల రాజేందర్(50) 30ఏళ్ల క్రితం భార్య, పిల్లలతో కమలాపూర్‌కు వలస వచ్చాడు. అప్పటి నుంచి అద్దె ఇండ్లలో నివసిస్తున్నాడు. ఆస్తిపాస్తులు లేవు. రామాలయం వద్ద తోపుడు బండిలో టీ అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇద్దరు కూతుళ్ల పెండ్లిళ్లు చేశాడు. అనారోగ్యానికి గురికాగా టీ అమ్మగా వచ్చిన డబ్బులు వైద్యానికి సరిపోయేవి. ఇటీవల అతడు తీవ్ర అనారోగ్యానికి గురవడంతో దవాఖానలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఇంటిముందు మృతదేహం వేసేందుకు యజమాని అంగీకరించలేదు. దీంతో గ్రామస్తులు శ్మశానవాటిక ఆవరణలోని ఖాళీ స్థలంలో టెంట్ వేసి ఉంచారు. అంత్యక్రియలు చేసేందుకు డబ్బులు లేవు. దీంతో గ్రామస్తులు, పద్మశాలీ కులసంఘం నాయకులు విరాళాలుగా మృతుడి భార్యకు ఇవ్వడంతో అంత్యక్రియలు నిర్వహించారు. రాజేందర్ మృతితో రోడ్డున పడ్డ కుటుంబానికి సొంత ఇల్లు కట్టించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి

కేయూ వైస్ చాన్స్‌లర్ తాటికొండ రమేశ్

మాట్లాడుతున్న వీసీ తాటికొండ రమేశ్

భీమదేవరపల్లి, జనవరి 20: విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూరు ఎస్ఆర్టీ జూనియర్ కళాశాల 35వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధిస్తారని చెప్పారు. స్వామి రామానంద తీర్థ బాటలోనే పీవీ నరసింహారావు నడిచారని, మహనీయుల బాటలు భావితరాలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి, తిరుమలారుషి, హుస్సేన్ బాషా, ఎదులాపురం తిరుపతి, పిడిశెట్టి రాజు, కొలుగూరి రాజు పాల్గొన్నారు.

కేయూలో 22న క్రీడా పోటీలు

నయీంనగర్, జనవరి 20 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా, బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో 22న కేయూలో పలు క్రీడా పోటీలు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్‌బోర్డు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ (పురుషులు), బాల్‌బ్యాడ్మింటన్ (పురుషులు), షటిల్ బాల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), టెన్నీకాయిట్ (మహిళలు) పోటీలు ఉంటాయని వివరించారు. ఆసక్తిగల విశ్రాంత ఉద్యోగులు రిక్రియేషన్ సెక్రటరీ విశ్రాంత ఆచార్యులు ఎర్రగట్టు స్వామి, సంగాల గిడియన్‌ను సంప్రదించాలని కోరారు.

ఫార్మసీ విద్యార్థుల ఆందోళన

నయీంనగర్, జనవరి 20 : కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీలో డిటెన్షన్ విధానం అమలును రద్దు చేయాలని ఆ కోర్సు విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ పరిపాలన భవనం ఎదుట ఫార్మసీ విద్యార్థులు ఆందోళనకు చేశారు. తమకు న్యాయం చేయాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు.

కొత్తకొండ జాతర ఆదాయం రూ.65లక్షలు

భీమదేవరపల్లి, జనవరి 20 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతర ఆదాయం రూ. 65,70,140 వచ్చ